# మైక్రోఫైనాన్స్ పల్స్

సంచిక 09 – జులై 2021



# విశ్లేషణ అధికారులు

ఈక్విఫాక్స్

కిరణ్ సముద్రాల

వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్

kiran.samudrala@equifax.com

శృతి జోషి
అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్

shruti.joshi@equifax.com

వందనా పాంచాల్

సీనియర్ ఎగ్జిక్యూటివ్ -
అనలిటిక్స్

vandana.panchal@equifax.com

సిడ్బి

కైలాష్ చందర్ భాను

చీఫ్ జనరల్ మేనేజర్ - ఈఆర్‌డిఏవి

erdav@sidbi.in

రంగదాస్ ప్రభావతి
డెప్యూటీ జనరల్ మేనేజర్ – ఈఆర్‌డిఏవి

erdav@sidbi.in

రమేష్ కుమార్
అసిస్టెంట్ మేనేజర్ - ఈఆర్‌డిఏవి

rameshk@sidbi.in

# విషయ సూచిక


- కార్యనిర్వాహక సారాంశం 04
- సంక్షిప్తాలు & పదకోశం 05
- మైక్రోఫైనాన్స్ పరిరంగం అవలోకనం 06
- రుణ పంపిణీ పోకడలు 09
- పరిరంగం రిస్క్ ప్రొఫైల్ 12
- భౌగోళిక అవగాహన 14
- సమగ్ర రాష్ట్ర ముఖచిత్రం: కర్నాటక 17
- ఆకాంక్ష జిల్లాలు 22
- కోవిడ్-19 & భౌగోళిక పోకడలు 24

# కార్యనిర్వాహక సారాంశం

కోవిడ్ 19 మహమ్మారి వలన సప్లై చైన్ మరియు బిజినెస్ కార్యకలాపాలలో, ప్రత్యేకించి తక్కువ ఆదాయ వర్గాలకు అంతరాయం కలిగించిన కారణంగా, సూక్ష్మ ఆర్థిక రంగం తీవ్రంగా ప్రభావితం అయ్యింది. మార్చి 31, 2021 నాటికి డేటాని ఆధారంగా తీసుకుని మైక్రో -నాన్స్ పల్స్ యొక్క 9 వ ఎడిషన్ , మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ యొక్క పోకడలు మరియు పురోగతిని వర్తిస్తుంది.

31 మార్చి 2021 నాటికి సూక్ష్మ పరిశ్రమ పుస్తక పరిమాణం రూ. 249,277 కోట్ల దగ్గిర నిలబడగా, ఇందులో బ్యాంకులు మరియు ఎన్‌బిఎఫ్‌సి-ఎంఎఫ్‌ఐలు మొత్తం పోర్ట్ఫోలియోలో అత్యుత్తమంగా 75 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తున్నాయి. సూక్ష్మ ఆర్థిక పరిశ్రమ మార్చి 2018 నుండి మార్చి 2021 వరకు సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో మొత్తం పోర్ట్ ఫోలియోలో 18 శాతం సాధించి స్థితి స్థాపకత మరియు కోవిడ్ మహమ్మారి ముందున్న స్థాయికి తిరుగుదల చూపిస్తుంది. రుణదాత వర్గాలలో, మార్కెట్ వాటాలో స్థిరమైన పెరుగుదలతో బ్యాంకులు అత్యధికంగా 36 శాతం సంవత్సరం పై సంవత్సరం వృద్ధిని నమోదు చేశాయి.

త్రైమాసికం జనవరి నుంచి మార్చి, 2021 సమయంలో సూక్ష్మ విత్తీయ పరిశ్రమ రూ. 93,100 కోట్ల రుణాలను పంపిణీ చేసింది. సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో త్రైమాసికం జనవరి నుండి మార్చి, 2020 పై త్రైమాసికం జనవరి నుండి మార్చి, 2021 కి వాల్యూమ్ పరంగా రుణాల పంపిణీ 17 శాతం మరియు విలువ పరంగా 26 శాతం వృద్ధిని సాధించింది. అన్ని త్రైమాసికాల్లోనూ బ్యాంకులు అత్యధికంగా రుణాలను అందించాయి. త్రైమాసికం జనవరి నుండి మార్చి 2021 లో పంపిణీ చేయబడిన రుణాల సంఖ్య మరియు దేశ వ్యాప్తంగా సగటు టికెట్ పరిమాణం త్రైమాసికం అక్టోబర్ నుండి డిసెంబర్, 2020 పై 19 శాతం వృద్ధిని సాధించింది.

పరిశ్రమ యొక్క సేకరణ సామర్థ్యం మెరుగుపడినందున, క్రియాశీల రుణాల అపరాధ బకెట్లు డిసెంబర్ 2020 తో పోలిస్తే మార్చి 2021 లో మెరుగుదల చూపిస్తున్నాయి.

అన్ని రాష్ట్రాలలో, పశ్చిమ బెంగాల్ అత్యధిక పోర్ట్ ఫోలియో బకాయిలతో సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో 25 శాతం వృద్ధిని సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ వృద్ధి పరిశ్రమ వృద్ధి యొక్క 18 శాతం కంటే ఎక్కువ. మహారాష్ట్ర మార్చి 2020 లో 5 వ స్థానం నుండి మార్చి 2021 లో 6 వ స్థానానికి చేరుకుంది. కర్ణాటక మినహా, అన్ని అగ్ర రాష్ట్రాల 90+ రుణ అపరాధం మార్చి 2020 తో పోలిస్తే మార్చి 2021 లో పెరిగింది

MFI లో ఒక అగ్ర రాష్ట్రంపై దృష్టి సారించే ప్రక్రియ కొనసాగింపుగా, ఈ ఎడిషన్‌లో కర్ణాటక రాష్ట్రానికి సమగ్ర రాష్ట్ర ప్రొఫైల్ ని తీసుకు రావడం జరిగినది. 31 మార్చి 2021 నాటికి కర్ణాటక రాష్ట్రంలో రూ.20,330 కోట్ల బకాయిలు నిలిచాయి. ఇది మార్చి 2020 నుండి మార్చి 2021 నాటికి 16 శాతం వృద్ధిని చూపిస్తుంది. త్రైమాసికం జనవరి నుండి మార్చి, 2021 లో కర్ణాటక రాష్ట్రంలో వాల్యూమ్ పరంగా రుణ సేకరణ త్రైమాసికం జనవరి నుండి మార్చి, 2020 పై 12 శాతం వృద్ధిని సాధించింది. కర్ణాటక రాష్ట్రంలో 90+ రోజుల రుణ అపరాధం మార్చి 2020 లో 2.41 శాతం నుండి మార్చి 2021 లో 1.73 శాతానికి తగ్గింది.

COVID సంక్షోభం మరియు ఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పడమరలోని వివిధ మండలాలపై దాని ప్రభావం ఈ సంచికలో కవర్ చేయబడింది. పంపిణీ య చేయబడిన మొత్తంలో అత్యధికంగా తూర్పు జోన్ నుండి 45 శాతం మొత్తం పంపిణీ చేయబడింది. అన్ని మండలాల్లో మార్చి 2020 నుండి మార్చి 2021 వరకు బ్యాంకుల పంపిణీ మొత్తానికి మార్కెట్ వాటా పెరిగింది. సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో దక్షిణ మండలం త్రైమాసికం జనవరి నుండి మార్చి, 2020 పై జనవరి నుండి మార్చి, 2021 లో సగటు టికెట్ పరిమాణం లో 13 శాతం వృద్ధిని సాధించింది

# సంక్షిప్తాలు మరియు పదకోశం

- Average Ticket Size (ATS) - సగటు టికెట్ పరిమాణం = Disbursed Amount / Number of Loans = మొత్తం పంపిణీ / రుణాల సంఖ్య
- Days Past Due (DPD) = డిపిడి - డేస్ పాస్ట్ డ్యూ – రుణ అపరాధ రోజులు
- Live POS or Borrowers or Active Loans = 0 to 179 DPD + New Accounts + Current Accounts = ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు లేదా రుణగ్రహీతలు లేదా క్రియాశీల రుణాలు = 0 నుండి 179 DPD + కొత్త ఖాతాలు + ప్రస్తుత ఖాతాలు
- Micro Finance Institution (MFI) = మైక్రోఫైనాన్స్ సంస్థ
- Portfolio Outstanding (POS) - పోర్ట్‌ఫోలియో బాకీలు
- Union Territory (UT) = కేంద్రపాలిత ప్రాంతం
- Aspirational Districts (AD) – Districts (currently 117 no.) identified by NITI Ayog, GoI, in January 2018, for improvement to enhance Human Development Index, in turn, based on composite indicators like Health & Nutrition, Education, Agriculture & Water Resources, Financial Inclusion, Skill Development and Basic Infrastructure - యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ (AD) – మానవ అభివృద్ధి సూచిక కొన్ని మిశ్రమ సూచికల మీద ఆధారపడి ఉంటుంది. అవి ఆరోగ్యం మరియు పోషకాహారం, విద్య, వ్యవసాయం మరియు నీటి వనరులు, ఆర్థిక చేరిక, నైపుణ్య అభివృద్ధి మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలు. మానవ అభివృద్ధి సూచికని మెరుగుపరచడానికి నీతి ఆయోగ్, భారత ప్రభుత్వం జనవరి, 2018లో 117 జిల్లాలను ఆకాంక్ష జిల్లాలుగా లేదా యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్‌గా గుర్తించింది.

1-179 = 1 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు


- 1-29 = 1 నుండి 29 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 30-59 = 30 నుండి 59 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 60-89 = 60 నుండి 89 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 90-179 = 90 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 30 + రుణ అపరాధం = 30-179 డీపీడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 90 + రుణ అపరాధం = 90-179 డీపీడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు

- JFM' 20 =జనవరి 2020 నుండి మార్చి 2020
- AMJ' 20 = ఏప్రిల్ 2020 నుండి జూన్ 2020
- JAS' 20 = జులై 2020 నుండి సెప్టెంబే, 2020
- OND' 19 = అక్టోబర్ 2019 నుండి డిసెంబర్ 2019
- JFM' 21 = జనవరి, 2021 నుండి మార్చి 2021

# మైక్రోఫైనాన్స్ పరిరంగం సమగ్ర అవలోకనం



# మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ సమగ్ర అవలోకనం – మార్చి 2021 నాటికి





| మార్చి, 2021 నాటికి స్నాప్ షాట్ | Banks | SFBs | NBFC-MFIs | NBFCs | Not for Profit MFIs | Total Industry |
|---|---|---|---|---|---|---|
| ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ('000) | 27,359 | 13,531 | 24,700 | 7,297 | 846 | 73,733 |
| ప్రత్యక్ష రుణాలు ('000) | 41,529 | 16,779 | 36,368 | 7,866 | 1,108 | 103,650 |
| పోర్ట్ ఫోలియో (కోట్లలో crore) | 109,867 | 38,903 | 79,420 | 18,992 | 2,095 | 249,277 |
| వితరణ చేసిన మొత్తం (కోట్లలో) - JFM' 21 | 48,665 | 11,603 | 27,395 | 4,671 | 766 | 93,100 |
| సగటు టికెట్ పరిణామం (`) - JFM' 21 | 43,417 | 36,993 | 35,223 | 41,256 | 32,037 | 39,627 |
| 30+ రుణ అపరాధాలు (POS) | 10.63% | 8.06% | 7.15% | 10.56% | 1.72% | 9.04% |
| 90+ రుణ అపరాధాలు (POS) | 4.81% | 3.51% | 3.33% | 5.06% | 0.95% | 4.12% |

- మార్చి, 2021 నాటికి MFI పరిశ్రమలో పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 249,277 కోట్ల దగ్గర నిలిచాయి
- పోర్ట్ ఫోలియో బకాయిలలో 75 శాతం కంటే అధికంగా సహకారాన్ని అందించి బ్యాంకులు మరియు NBFC-MFI లు ముందంజలో ఉన్నాయి
- బ్యాంకుల నుండి 52 శాతం మరియు NBFC-MFI ల నుండి 29 శాతం సహకారంతో రుణ వితరణ మొత్తం JFM' 21 లో రూ. 93,100 కోట్ల దగ్గర నిలిచింది
- NBFC-MFI ల లో, చిన్న విత్తీయ బ్యాంకులలో, మరియు లాభాపేక్ష లేని MFI ల లో 30+ మరియు 90+ రుణ అపరాధాలు పరిశ్రమ రుణ అపరాధాల కన్నా తక్కువగా నిలిచింది

గమనిక: MFI విభాగంలో ~ 6 కోట్ల ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ఉన్నారు. వినియోగదారులు బ్యాంకులలో, చిన్న విత్తీయ బ్యాంకులలో , నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలతో, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలతో, మరియు లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలతో బహుళ సంబంధాల వల్ల కస్టమర్ల యొక్క ప్రత్యేకమైన సంఖ్యలో తేడా వచ్చింది.

# మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ సమగ్ర అవలోకనం –

రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా పోకడలు




| వివరాలు | Mar' 20 | Jun' 20 | Sep' 20 | Dec' 20 | Mar' 21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 81,001 | 91,920 | 93,409 | 96,683 | 109,867 |
| చిన్న విత్తీయ బ్యాంకులు | 38,986 | 39,225 | 42,682 | 38,109 | 38,903 |
| NBFC-MFIs | 72,110 | 71,342 | 70,142 | 73,166 | 79,420 |
| NBFCs | 18,073 | 19,875 | 19,838 | 18,988 | 18,992 |
| లాభాపేక్ష లేని MFI లు | 1,679 | 1,842 | 1,772 | 1,872 | 2,095 |
| పరిశ్రమ మొత్తం | 211,849 | 224,204 | 227,843 | 228,818 | 249,277 |
| త్రైమాసికం పై త్రైమాసికం వృద్ధి శాతం | - | 6% | 2% | 0% | 9% |


- MFI పరిశ్రమ కోవిడ్ ముందు స్థితికి చేరుకుంటోంది. త్రైమాసికంపై త్రైమాసికం వృద్ధిలో పరిశ్రమ డిసెంబర్, 2020 నుండి మార్చి, 2021 త్రైమాసికం లో 9 శాతం వృద్ధిని చూసింది మరియు సంవత్సరంపై సంవత్సరం వృద్ధిలో మార్చి 2002 నుండి మార్చి 2021 సమయంలో 18 శాతం వృద్ధిని చూసింది
- అన్ని రుణదాతలలో,బ్యాంకులు అత్యధికంగా సంవత్సరంపై సంవత్సరం వృద్ధిలో 36 శాతం వృద్ధిని సాధించాయి మరియు మార్కెట్ వాటలో స్థిరమైన పెరుగుదలని చూపించింది
- మార్చి, 2020 నుండి మార్చి, 2021 నాటికి NBFC-MFIల మరియు చిన్న విత్తీయ బ్యాంకుల మార్కెట్ వాటా సుమారు 2 శాతం దిగజారింది

# రుణ పంపిణీ పోకడలు



# ఋణ పంపిణీ పోకడలు - సంస్థ వారీగా

రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా పోకడలు





వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)

| రుణదాత రకం | JFM' 20 | AMJ' 20 | JAS' 20 | OND' 20 | JFM' 21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 83 | 14 | 47 | 102 | 112 |
| చిన్న విత్తీయ బ్యాంకులు | 31 | 5 | 12 | 20 | 31 |
| NBFC-MFIలు | 73 | 2 | 33 | 65 | 78 |
| NBFCs | 11 | 1 | 5 | 8 | 11 |
| లాభాపేక్ష లేని MFIలు | 3 | 1 | 2 | 2 | 3 |
| పరిశ్రమ మొత్తం | 201 | 23 | 99 | 197 | 235 |

- త్రైమాసికం జనవరి - మార్చి, 2021 లో రుణ వితరణ రూ. 93,100 కోట్ల దగ్గిర నిలిచింది మరియు జనవరి – మార్చి 2020 త్రైమాసికంతో పోలిస్తే జనవరి - మార్చి, 2021 త్రైమాసికం లో 26 శాతం సంవత్సరం పై సంవత్సరం వృద్ధితో అన్నీ రంగాలలో బ్యాంకులు అత్యధికంగా రుణ వితరణకి తోడ్పడ్డాయి.
- రుణ మూలాలు త్రైమాసికం జనవరి – మార్చి, 2020 పై త్రైమాసికం జనవరి – మార్చి, 2021 లో 17 శాతం వృద్ధిని చూపించింది
- బ్యాంకులలో రుణ వితరణ పరిమాణం త్రైమాసికం జనవరి – మార్చి, 2020 తో పోలిస్తే జనవరి – మార్చి, 2021 లో 35 శాతం వృద్ధిని సాధించింది

# పరిరంగం టికెట్ పరిమాణం (సైజ్) పోకడలు




వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)


| టికెట్ పరిమాణం | JFM‘ 20 | AMJ‘ 20 | JAS' 20 | OND' 20 | JFM' 21 | సంవత్సరం పై సంవత్సరం వృద్ధి రేటు శాతం |
|---|---|---|---|---|---|---|
| 0 నుండి 10 వేల వరకు | 9 | 2 | 4 | 34 | 19 | 111% |
| 10 వేల నుండి 20 వేల వరకు | 12 | 10 | 16 | 20 | 19 | 58% |
| 20 వేల నుండి 30 వేల వరకు | 46 | 2 | 18 | 33 | 39 | -15% |
| 30 వేల నుండి 40 వేల వరకు | 63 | 3 | 24 | 44 | 59 | -6% |
| 40 వేల నుండి 50 వేల వరకు | 33 | 2 | 18 | 29 | 38 | 15% |
| 50 వేల నుండి 60 వేల వరకు | 19 | 2 | 10 | 18 | 28 | 47% |
| 60 వేల పైన | 19 | 2 | 9 | 19 | 33 | 74% |
| మొత్తం | 201 | 23 | 99 | 197 | 235 | 17% |
| త్రైమాసికం పై త్రైమాసికంలో పెరుగుదల ధర (శాతంలో) | - | -89% | 330% | 99% | 19% | - |
| దేశం మొత్తంలో సగటు టికెట్ పరిమాణం (రూ.) | 36,723 | 28,577 | 35,519 | 33,190 | 39,627 | - |
| త్రైమాసికం పై త్రైమాసికంలో సగటు టికెట్ పరిమాణం పెరుగుదల ధర (శాతంలో) | - | -22% | 24% | -7% | 19% | - |

త్రైమాసికం జనవరి – మార్చి, 2021 లో 20 వేల నుండి 40 వేల వరకు ఉన్న టికెట్ సైజ్ కేటగిరి లో 98 లక్షల రుణాలు మంజూరు చేయడం జరిగినది. ఇది మొత్తం రుణాల మంజూరీలో 42 శాతం. 0 నుండి 10 వేల టికెట్ కేటగిరి సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో అత్యధికంగా 111 శాతం వృద్ధి నమోదు అయ్యింది.

రుణ వితరణ మరియు దేశం మొత్తం సగటు టికెట్ పరిణామం త్రైమాసికం అక్టోబర్ –డిసెంబర్ 2020 పై త్రైమాసికం జనవరి – మార్చి, 2021 లో 19 శాతం వృద్ధిని సాధించింది


-
-
-

# పరిరంగం రిస్క్ ప్రొఫైల్



# రుణ అపరాధ ధోరణులు

Dpd ప్రకారం రుణ అపరాధాలు




Dpd ప్రకారం రుణ అపరాధాలు

| త్రైమాసికం | 1-29 days past due | 30-59 days past due | 60-89 days past due | 90-179 days past due | 1-179 days past due |
|---|---|---|---|---|---|
| మార్చి, 2020 | 2.06% | 0.50% | 0.42% | 0.86% | 3.84% |
| జూన్, 2020 | 1.30% | 1.03% | 0.43% | 0.43% | 3.20% |
| సెప్టెంబర్, 2020 | 15.35% | 3.47% | 0.39% | 0.63% | 19.83% |
| డిసెంబర్, 2020 | 7.50% | 4.73% | 3.49% | 4.96% | 20.68% |
| మార్చి, 2021 | 4.55% | 2.90% | 2.01% | 4.12% | 13.59% |

- 1-179 రోజులు దాటిన రుణ అపరాధం డిసెంబర్, 20020 20.68 శాతం దగ్గర నిలిచిన 1-179 రోజులు దాటిన రుణ అపరాధం మార్చి, 2021 లో తగ్గి 13.59 దగ్గర నిలిచింది.
- డిసెంబర్, 2020 తో పోలిస్తే 1-29 రోజులు దాటిన రుణ అపరాధం 3 శాతం తగ్గింది.
- 60-89 రోజుల రుణ అపరాధం మార్చి, 2021 లో అతి తక్కువ రుణ సేరాన్ని చూసింది

గమనిక - పోర్ట్‌ఫోలియో బాకీలు ఆధారం పైన రుణ అపరాధాలు లెక్కించబడ్డాయి

# భౌగోళిక వ్యాప్తి



# టాప్ 10 రాష్ట్రాలలో పోర్ట్ ఫోలియో పోకడలు


| టాప్ 10 రాష్ట్రాలు | మార్చి 20 పోర్ట్ ఫోలియో బకాయిలు (కోట్లలో) | ర్యాంకు | మార్చి, 2021 పోర్ట్ ఫోలియో బకాయిలు (కోట్లలో) | ర్యాంకు | సంవత్సరం పై సంవత్సరం వృద్ధి |
|---|---|---|---|---|---|
| వెస్ట్ బెంగాల్ | 29,858 | 1 | 37,201 | 1 | 25% |
| తమిళ నాడు | 27,077 | 2 | 31,248 | 2 | 15% |
| బీహార్ | 25,427 | 3 | 28,997 | 3 | 14% |
| కర్ణాటక | 17,594 | 4 | 20,330 | 4 | 16% |
| మహారాష్ట్ర | 15,352 | 5 | 17,224 | 6 | 12% |
| ఉత్తర ప్రదేశ్ | 14,478 | 6 | 18,011 | 5 | 24% |
| ఒడిషా | 12,489 | 7 | 14,178 | 8 | 14% |
| మధ్య ప్రదేశ్ | 12,354 | 8 | 15,006 | 7 | 21% |
| అస్సాం | 11,025 | 9 | 10,498 | 10 | -5% |
| రాజస్థాన్ | 8,590 | 10 | 11,085 | 9 | 29% |
| టాప్ 10 రాష్ట్రాలు | 174,244 | - | 203,778 | - | 17% |
| ఇతర రాష్ట్రాలు | 37,605 | - | 45,499 | - | 21% |
| పరిరంగం | 211,849 | - | 249,277 | - | 18% |

- మొత్తం పోర్ట్ ఫోలియో బకాయలలో మార్చి, 2020 లో మరియు మార్చి, 2021 లో టాప్ 10 రాష్ట్రాలు 80 శాతం సహకారం అందించాయి.
- అత్యధిక పోర్ట్ ఫోలియో బకాయిలలో 25 శాతం సంవత్సరం పై సంవత్సరం వృద్ధితో వెస్ట్ బెంగాల్ అన్ని రాష్ట్రాల కన్నా ఉత్తమంగా నిలిచింది. ఇది పరిరంగం లో ఉన్న 18 శాతం వృద్ధి కన్నా ఎక్కువ.
- మార్చి 2020 లో 5 వ స్థానంలో ఉన్న మహారాష్ట్ర మార్చి, 2021 నాటికి 6 వ స్థానానికి తగ్గింది.

గమనిక – టాప్ 10 రాష్ట్రాల ఎంపిక మార్చి, 2020 నాటికి పోర్ట్ ఫోలియో బకాయిల ఆధారంగా జరపబడింది

Ranks assigned basis POS

# టాప్ 10 రాష్ట్రాల 90+ రుణ అపరాధ పోకడలు




- మార్చి, 2021 నాటికి అస్సాం, వెస్ట్ బెంగాల్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాల 90 + రోజుల అపరాధం పరిశ్రమ అపరాధం కంటే ఎక్కువగా నిలిచింది.
- కర్ణాటక రాష్ట్రం మినహా అన్ని అగ్ర రాష్ట్రాలలో 90 + రోజుల రుణ అపరాధాలు మార్చి 2020 తో పోలిస్తే మార్చి 2021 లో పెరిగాయి

గమనిక – టాప్ 10 రాష్ట్రాల ఎంపిక మార్చి, 2020 నాటికి పోర్ట్ ఫోలియో బకాయిల ఆధారంగా జరపబడింది

Delinquencies calculated basis POS.

EQUIFAX

sidbi


# సమగ్ర రాష్ట్ర ప్రొఫైల్

# కర్ణాటక



ఈక్విఫాక్స్ - ప్రపంచాన్ని జ్ఞానంతో శక్తిమయం చేస్తుంది ™

# కర్ణాటక రాష్ట్ర వీక్షణ




| మార్చి 2021 నాటికి కర్ణాటక | Banks | SFBs | NBFC-MFIs | NBFCs | Not for Profit MFIs | పరిశ్రమ మొత్తం |
|---|---|---|---|---|---|---|
| క్రియాశీల రుణాలు ('000) | 2,612 | 1,351 | 3,844 | 868 | 1 | 8,676 |
| పోర్ట్ ఫోలియో బకాయిలు (కోట్లలో) | 5,455 | 3,059 | 9,734 | 2,078 | 4 | 20,330 |
| పోర్ట్ ఫోలియో బకాయిలలో మార్కెట్ వాటా (%) | 27% | 15% | 48% | 10% | 0% | - |
| రుణ వితరణ మొత్తం (కోట్లలో) - JFM' 21 | 2,532 | 914 | 3,584 | 524 | 1 | 7,555 |
| సగటు టికెట్ పరిమాణం (రూ.)- JFM' 21 | 33,933 | 37,389 | 38,315 | 41,603 | 44,856 | 36,814 |
| 30+ రోజుల రుణ అపరాధం (POS) | 3.48% | 5.71% | 3.02% | 6.29% | 1.77% | 3.88% |
| 90+ రోజుల రుణ అపరాధ (POS) | 0.87% | 2.71% | 1.72% | 2.62% | 0.49% | 1.73% |

మార్చి 31, 2021 నాటికి కర్ణాటక రాష్ట్రానికి పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 20,330 కోట్ల దగ్గర నిలిచి ఉన్నాయి

జనవరి – మార్చి, 2021 త్రైమాసికం లో కర్ణాటక రాష్ట్రంలో వితరణ చెయ్యబడ్డ రూ. 7,555 కోట్ల మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిల లో NBFC-MFI లు అత్యధికంగా 48 శాతం వాటా కలిగి ఉన్నాయి

NBFCల , NBFC-MFIల, చిన్న విత్తీయ బ్యాంకుల మరియు లాభాపేక్ష లేని MFIల సగటు టికెట్ పరిమాణం కర్ణాటక రాష్ట్రంలో బ్యాంకులకి ఉన్న సగటు టికెట్ పరిమాణం కన్నా ఎక్కువగా నిలిచింది. కర్ణాటక రాష్ట్రంలో లాభాపేక్ష లేని MFIల 90+ రుణ అపరాధం 1 శాతం కన్నా తక్కువగా నిలిచింది.


# కర్ణాటక రాష్ట్ర రుణ వితరణ పోకడలు

రుణ వితరణ అయిన రుణాల సంఖ్య (వేలల్లో)

| టికెట్ సైజ్ | JFM' 20 | AMJ' 20 | JAS' 20 | OND' 20 | JFM' 21 |
|---|---|---|---|---|---|
| 0 నుండి 10 వేల వరకు | 253 | 21 | 94 | 232 | 185 |
| 10 వేల నుండి 20 వేల వరకు | 231 | 94 | 188 | 159 | 193 |
| 20 వేల నుండి 30 వేల వరకు | 375 | 10 | 137 | 267 | 347 |
| 30 వేల నుండి 40 వేల వరకు | 480 | 16 | 200 | 398 | 496 |
| 40 వేల నుండి 50 వేల వరకు | 272 | 9 | 152 | 242 | 326 |
| 50 వేల నుండి 60 వేల వరకు | 135 | 6 | 82 | 173 | 226 |
| 60 వేల పైన | 83 | 4 | 98 | 236 | 278 |
| మొత్తం | 1,829 | 160 | 951 | 1,707 | 2,051 |

- కర్ణాటక రాష్ట్రంలో రుణ మూలాలు జనవరి – మార్చి, 2020 తో పోలిస్తే జనవరి – మార్చి, 2021 సమయంలో 12 శాతం వృద్ధిని సాధించాయి
- ఏప్రిల్ – జూన్, 2020 త్రైమాసికం తప్పించి, అన్ని త్రైమాసికాలలో 30 వేల నుండి 40 వేల టికెట్ సైజ్ కేటగిరి లో అత్యధిక రుణాల సంఖ్యలో రుణ వితరణ జరిగినది .


# కర్ణాటక రాష్ట్రం పోర్ట్ ఫోలియో పోకడలు




- కర్ణాటక రాష్ట్రంలో పోర్ట్ ఫోలియో బకాయిలు మార్చి, 2020 తో పోలిస్తే మార్చి, 2021 లో 16 శాతం పెరిగాయి
- అన్ని త్రైమాసికాలలో పోర్ట్ ఫోలియో బకాయిలలో అత్యధిక వాటా NBFC-MFIల వలన రాగా, బ్యాంకులు రెండవ
- స్థానంలో నిలిచాయి. బ్యాంకుల మార్కెట్ వాటా పెరుగుదల చూపించింది. బ్యాంకుల వాటా మార్చి 2020 లో 20 శాతం నుండి మార్చి 2021 లో 27 శాతానికి పెరిగింది.

# కర్ణాటక రాష్ట్ర రుణ అపరాధాల పోకడలు

90+ రుణ అపరాధం





- మొత్తం మీద, కర్ణాటక రాష్ట్రంలో 90+ రోజుల రుణ అపరాధాలు మార్చి, 2020 తో పోలిస్తే, మార్చి, 2021 లో మెరుగు పడ్డాయి. ఈ రుణ అపరాధం మార్చి 2020 లో ఉన్న 2.41 శాతం తో పోలిస్తే మార్చి, 2021 లో 1.73 శాతానికి తగ్గింది.
- బ్యాంకుల 90+ రోజుల రుణ అపరాధం మార్చి 2020 లో 3.14 శాతం నుండి, మార్చి, 2021 నాటికి 0.87 శాతానికి తగ్గింది


గమనిక – రుణ అపరాధం పోర్ట్ ఫోలియో బకాయిల ఆధారంగా లెక్కించబడింది .

# ఆకాంక్ష జిల్లాలు




# మార్చి, 2021 నాటికి ఆకాంక్ష జిల్లాలు – అవలోకనం




రుణదాత రకం ప్రకారం **30+ and 90+ POS** రుణ అపరాధం




| ఆకాంక్ష జిల్లాల వృద్ధి వివరాలు | డిసెంబర్ 2017 | మార్చి 2021 | వృద్ధి |
|---|---|---|---|
| ఆక్టివ్ కస్టమర్ ప్రవేశం (వేలల్లో) | 4,155 | 8,544 | 106% |
| రుణ వితరణ మొత్తం (కోట్లలో) | 14,374 * | 27,397 ** | 91% |
| క్రియాశీల రుణాలు (వేలల్లో) | 6,925 | 13,681 | 98% |
| పోర్ట్ ఫోలియో బకాయిలు (కోట్లలో) | 11,175 | 31,856 | 185% |
| 30+ రుణ అపరాధం | 1.54% | 7.68% | - |
| 90+ రుణ అపరాధం | 0.75% | 3.32% | - |

- మార్చి 31, 2021 నాటికి రూ. 31,856 కోట్ల ఆకాంక్ష జిల్లాల పోర్ట్ ఫోలియో బకాయిలలో 43 శాతం వాటా బ్యాంకుల వలన రాగా, 35 శాతం వాటా NBFC-MFI ల వలన వచ్చింది - NBFCల 30+ మరియు 90+ రోజుల రుణ అపరాధం అత్యధికంగా నిలవగా, బ్యాంకుల పోర్ట్ ఫోలియో బకాయిలు 185 శాతం పెరిగాయి, మరియు, రుణ వితరణ డిసెంబర్, 2017 నుండి మార్చి, 2021 నాటికి 91 శాతం పెరగింది

గమనిక – * రుణ వితరణ జనవరి, 2017 నుండి డిసెంబర్, 2017 / ** రుణ vitఅరణ్య ఏప్రిల్ 2020 నుండి మార్చి 2021 వరకు

రుణ అపరాధం పోర్ట్ ఫోలియో బకాయిల ప్రకారం లెక్కించబడింది

# కోవిడ్ 19 మరియు భౌగోళిక పోకడలు




EQUIFAX® ప్రపంచాన్ని జ్ఞానంతో శక్తిమయం చేస్తుంది ™

# మండలాల వారీగా మార్కెట్ వాటా

మైక్రో ఫైనాన్స్ రంగం పై కోవిడ్ 19 ప్రభావాన్ని విశ్లేషించడానికి, రుణదాతల మార్కెట్ వాటా ప్రకారం మరియు విభిన్న మండలాలలో సగటు టికెట్ పరిణామం ఆధారంగా విభిన్న మండలాలలో రుణ వితరణ పోకడలను విశ్లేషించడం జరిగినది. రుణదాతల డేటా సమర్పణ ఆధారంగా మండలాలు నిర్వచించబడ్డాయి. జనవరి – మార్చి, 2020 ని కోవిడ్ ముందు సమయంగా ఆధారం చేసి, డేటాని సంవత్సరం పై సంవత్సరం ఆధారంగా పోల్చడం జరిగినది.

.

రుణ వితరణ సొమ్ము ఆధారంగా మండలాల వారీగా మార్కెట్ వాటా





పంపిణీ చేసిన మొత్తం రుణాలలో అత్యధిక సహకారం తూర్పు మండలం నుండి వచ్చింది. వితరణ అయిన రుణాలలో 45 శాతం సహకారాన్ని తూర్పు మండలం అందించింది.

మండలం వారీగా మార్కెట్ వాటా యొక్క మొత్తం పోకడలు జనవరి – మార్చి, 2020 సమయానికి సమానంగా నిలిచాయి. ఉత్తర మండలంలో 1 శాతం పెరుగుదల మరియు దక్షిణ మండలంలో 1 శాతం క్షీణత కనిపించింది.

గమనిక – తూర్పు మండలం – అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, బీహార్, ఛత్తీస్గర్, జార్ఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, ఒడిష, సిక్కిం, త్రిపురా మరియు వెస్ట్ బెంగాల్
పశ్చిమ మండలం – దాద్రా & నాగర్ హవేలి, దమన్ & దియు, గోవా, గుజరాత్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర మరియు రాజస్థాన్
ఉత్తర మండలం – చండీగఢ్, ఢిల్లీ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్ము & కాశ్మీర్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ & ఉత్తరాఖండ్
దక్షిణ మండలం – అండమాన్ & నికోబార్ ఐలాండ్స్, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, పాండిచెర్రి, తమిళ నాడు మరియు తెలంగాణ

# మండలం మరియు రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా

రుణ వితరణ సొమ్ము ఆధారంగా మండలం మరియు రుణదాతల మార్కెట్ వాటా




బ్యాంకుల మార్కెట్ వాటా మార్చి, 2020 తో పోలిస్తే మార్చి 2021 లో అన్ని మండలాలలో పెరిగింది మరియు ఉత్తర మండలంలో 7 శాతం అత్యధిక వృద్ధి కనిపించింది.

బ్యాంకుల తరువాత NBFC-MFI లు మాత్రమే మార్కెట్ వాటా లో వృద్ధిని చూపించగలిగాయి అది కూడా కేవలం దక్షిణ మండలంలో మాత్రమే ఈ వృద్ధిని చూపించగలిగాయి .

## మండలం ప్రకారం సగటు టికెట్ పరిణామం పోకడలు

మండలం ప్రకారం సగటు టికెట్ పరిణామం పోకడలు




దక్షిణ మండలం సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో జనవరి – మార్చి, 2002 పై జనవరి – మార్చి 2021 లో అత్యధికంగా 13 శాతం సగటు టికెట్ పరిణామం లో వృద్ధిని చూపించింది.

పశ్చిమ మరియు ఉత్తర మండలాలు జనవరి – మార్చి, 2002 పై జనవరి – మార్చి, 2021 లో సగటు టికెట్ పరిణామంలో 9 శాతం వృద్ధిని చూపించాయి.

## సిడ్బి గురించి

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారతీయ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు) 1990 లో పార్లమెంటు చట్టం ప్రకారం స్థాపించబడినది. సిడ్బి సూక్ష్మ, చిన్న (MSME రంగం) మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రమోషన్, ఫైనాన్సింగ్ మరియు అభివృద్ధి అనే మూడు ముఖ్య విషయాలను అమలు చేయడానికి మరియు ఇలాంటి కార్యకలాపాల్లో నిమగ్నమైన ఇతర సంస్థలతో సమన్వయం చేయడానికి ప్రధాన ఆర్థిక సంస్థగా ఆదేశించబడినది. గత ఎన్నో సంవత్సరాలుగా, సిడ్బి వివిధ ఆర్థిక మరియు అభివృద్ధి చర్యల ద్వారా, సమాజంలోని వివిధ వర్గాలలోని ప్రజల జీవితాలపై, MSME రంగం మొత్తంలో సంస్థలను ప్రభావితం చేసింనది. ఇదే కాకుండా, సిడ్బి MSME పర్యావరణ వ్యవస్థలో అనేక విశ్వసనీయ సంస్థలతో ఒడంబడిక చేసి, ఈ రంగం అభివృద్ధికి సహాయ పడుతోంది.

విజన్ 2.0 లో భాగంగా, MSME రంగంలో ఉన్న సమాచార అసమానతను పరిష్కరించడానికి సిడ్బి వివిధ కార్యక్రమాలకు నాయకత్వం వహించింది. ఈ దిశలో, మైక్రోఫైనాన్స్ పల్స్ కాకుండా, (1) MSMEల యొక్క అవసరాలు, పనితీరు, చెప్పే MSME పల్స్ మరియు (2) MSE యొక్క మనోభావాలు మరియు ఆకాంక్షలను అంచనా వేయడానికి, పరిరంగం స్పాట్ లైట్లు, పరిరంగం రంగాల సమగ్ర నివేదిక కొరకు (CRISIDEX) క్రిసిడెక్స్ మరియు (3) ఫింటెక్ రుణ విభాగంలో క్రెడిట్ డాటా పై అంతరదృష్టి కొరకు FINTECH PULSE కు నాయకత్వం వహించింది

## మైక్రో ఫైనాన్స్ లో సిడ్బి

మన దేశ ఫైనాన్స్ అంతర్గ్రాహ్య అజెండాలో మైక్రోఫైనాన్స్ ను కూడా కలపడానికి / పెంచడానికి మరియు మద్దతు ఇవ్వడానికి, సిడ్బి మార్గదర్శక పాత్ర పోషించింది. మైక్రోఫైనాన్స్ రంగం లో, మార్చి 31, 2021 నాటికి బ్యాంక్ అనేక MFI లకు రూ. 20568 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ సహాయం సుమారు 4 కోట్ల మైక్రో ఫైనాన్స్ సంస్థలకి ప్రయోజనం అందించింది. సిడ్బి MFI లకు ఋణం మరియు ఈక్విటీ మద్దతు ఇవ్వడమే కాకుండా, ఈ సంస్థలలో సామర్థ్యాన్ని పెంపొందించే మద్దతుతో పాటు సమ్మతి అంచనా సాధనలు (కంప్లైయెన్స్ అసెస్మెంట్ టూల్స్) కూడా ఏర్పరిచి ఏకీకృతమైన పాలన సంస్కృతిని స్థాపించింది. MFI పరిశ్రమలను ప్రారంభం నుండి పూర్తి స్థాయి పరిశ్రమలగా పరివర్తించడానికి హ్యాండ్‌హోల్డింగ్ మాత్రమే కాకుండా, సిడ్బి 8 భాగస్వామి MFI లను చిన్న విత్తీయ బ్యాంకులగా మరియు యూనివర్సల్ బ్యాంకులగా పరివర్తన చేయడానికి దోహదపడింది. ఒక గణనీయమైన విజయం ఏమిటంటే, MFI ఋణాలలో చిన్న రుణాలను నేరుగా సిడ్బి నుండి (భాగ్యస్వామ్య ఏర్పాట్ల ద్వారా) అందుబాటులో ఉంచడం మరియు మార్కెట్ కన్నా తక్కువ వడ్డీ రేట్లలో అందించడం జరిగినది. ఈ దిశలో ఒక కొత్త అంకురార్పణం - ప్రయాస్ ద్వారా సిడ్బి భాగస్వామ్య ఏర్పాట్ల ద్వారా, పరిరంగం చిట్టాలో దిగువలో ఉన్న చిన్న రుణగ్రహీతలకు 0.50 లక్షల నుండి 5 లక్షల మధ్యలో చిన్న టికెట్ సైజు రుణాలను మార్కెట్ రేట్ల కంటే తక్కువ రేట్లలో అందించడం జరిగినది.

## ఈక్విఫాక్స్ గురించి

ఈక్విఫాక్స్ విశ్వంలో సమాచారానికి సంబంధించిన పరిష్కారం కోసం స్థాపించబడిన సంస్థ. ఈ సంస్థ ప్రత్యేకమైన డాటా, వినూత్న విశ్లేషణలు, సాంకేతికత మరియు పరిరంగమ నైపుణ్యంను ఉపయోగించి జ్ఞానాన్ని అంతర్దృష్టిగా మార్చడానికి ప్రయత్నిస్తుంది. ఈ అంతర్దృష్టి వ్యాపారం మరియు వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

ఈక్విఫాక్స్ ప్రధాన కార్యాలయం అట్లాంటా లో ఉంది, మరియు ఈ సంస్థ 24 దేశాలలో పెట్టుబడులు పెట్టి లేదా కార్యాలయాలు కలిగి ఉంది. ఈ దేశాలు, ఉత్తర అమెరికా, మధ్య మరియు దక్షిణ అమెరికా, యూరోప్ మరియు ఆసియా పసిఫిక్ ప్రాంతం. ఈ సంస్థ స్టాండర్డ్ & పూర్స్ (ఎస్ & పి) 500® సూచిక మరియు దాని సాధారణ స్టాక్‌లో సభ్యుడుగా, మరియు న్యూయార్క్ స్టాక్ ఎక్స్చేంజ్ (NYSE) లో EFX చిహ్నం క్రింద వర్తకం చేయబడింది. ఈక్విఫాక్స్ లో ప్రపంచవ్యాప్తంగా 11,000 మంది ఉద్యోగులు ఉన్నారు. క్రెడిట్ పరిశ్రమలో 120 సంవత్సరాలకు పైగా ప్రపంచ వారసత్వంతో, 2010 లో, ఈక్విఫాక్స్ భారత మార్కెట్లో ఉనికిని నెలకొల్పి, సిఐసిగా (CIC – Credit Information Company) పనిచేయడానికి ఆర్బిఐ (RBI) లైసెన్స్ పొందింది. గత 9 సంవత్సరాల్లో, ఈ క్రెడిట్ బ్యూరో 4000+ సభ్యులతో (బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఎంఎఫ్ఐలు సహా) వృద్ధి చెందింది. ఈ సభ్యులు రుణాలు తీసుకున్న మిలియన్ల జనాభా మరియు తిరిగి చెల్లించే సమాచారంపై డేటాను ఈక్విఫాక్స్ కు అందిస్తారు. 2014 లో, ఈక్విఫాక్స్ ఒక విశ్లేషణాత్మక సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా భారతదేశంలో తన అడుగుజాడలను మరింత పెంచుకుంది. ఈక్విఫాక్స్ అనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో ఈక్విఫాక్స్ యొక్క పూర్తిగా యాజమాన్యంలో ఉన్న విశ్లేషణ సంస్థ. ఇది అసమానమైన అనుకూలీకరించిన విశ్లేషణలను అందించడమే కాకుండా, వ్యాపారాల పనితీరు మరియు వినియోగదారుల జీవితాలు రెండింటినీ సుసంపన్నం చేసే పరిష్కారాలు అందిస్తుంది

## నిరాకరణ

మైక్రోఫైనాన్స్ పల్స్ (రిపోర్ట్) ను ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈక్విఫాక్స్) తయారు చేస్తుంది. నివేదికను యాక్సెస్ చేయడం మరియు ఉపయోగించడం ద్వారా, అటువంటి ఉపయోగం ఈ నిరాకరణకు లోబడి ఉంటుందని వినియోగదారులు అంగీకరిస్తున్నారు మరియు ఒప్పుకుంటున్నారు. ఈ నివేదిక సెప్టెంబర్ 2020 నాటికి మైక్రోఫైనాన్స్ సంస్థల ద్వారా మరియు ఈక్విఫాక్స్ సభ్యులు గణనీయంగా అందించబడిన సమాచారం పై ఆధారపడి ఉంది. ఈక్విఫాక్స్ ఈ రిపోర్ట్ తయారీలో సహేతుకమైన జాగ్రత్త తీసుకుంటుంది కానీ, సమర్పించిన సరికాని లేదా సరిపోని సమాచారం వల్ల కలిగే ఖచ్చితత్వం, లోపాలు మరియు / లేదా లోపాలకు ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు. ఈక్విఫాక్స్ రిపోర్ట్ మరియు / లేదా దానిలోని సమాచారం యొక్క సమర్థత లేదా పరిపూర్ణతకు హామీ ఇవ్వదు. ఏదైనా నిర్దిష్ట ప్రయోజనం కోసం అనుకూలత లేదా రిపోర్టుపై ఏదైనా ప్రాప్యత లేదా ఆధారపడటానికి ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు మరియు ఈక్విఫాక్స్ అన్నింటినీ స్పష్టంగా నిరాకరిస్తుంది. ఈ రిపోర్ట్ లో ఈక్విఫాక్స్– 1) అప్పు ఇవ్వాలా / ఇవ్వకూడదా అని మరియు 2) సంబంధిత వ్యక్తి / సంస్థతో ఏదైనా ఆర్థిక లావాదేవీల్లోకి ప్రవేశించాలా ప్రవేశించకూడదా అనే విషయాల పై ఎటువంటి సిఫారిసు / అంగీకారం ఇవ్వడం లేదు. నివేదికలో ఉన్న సమాచారం సలహాలను కలిగి ఉండదు మరియు వినియోగదారు ఈ నివేదికలో ఉన్న సమాచారం ఆధారంగా ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దానిలో వివేకం ఉన్న అన్ని విషయాలలో అవసరమైన విశ్లేషణలు నిర్వహించాలి. ఈ రిపోర్ట్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) చట్టం 2005, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ రెగ్యులేషన్స్, 2006, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు నియమాలు, 2006 లో ఉన్న నిబంధనల ద్వారా నిర్వహించబడుతుంది. ముందస్తు అనుమతి లేకుండా నివేదికలోని ఏ భాగాన్ని కాపీ చేయకూడదు, పంపిణీ చేయకూడదు, ప్రచురించకూడదు.

గమనిక : ఈ తెలుగు అనువాదంలో ఏదైన ఆస్పష్టత / వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ / హిందీ ఎడిషన్ సందర్శించండి. ఇంగ్లీష్ / హిందీ వెర్షన్‌లోని సంబంధిత కంటెంట్ / సందర్భం ప్రబలంగా ఉంటుంది.

Note-In case of any ambiguity/discrepancy in the translated contents in vernacular (vis a vis English / Hindi edition), the respective content/context in English / Hindi version will prevail

## CONTACT DETAILS

## సంప్రదింపు వివరాలు


**ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

నో.931, 3 వ అంతస్తు, బిల్డింగ్ నం. 9,
సాలిటైర్ కార్పరేట్ పార్క్  అంధేరి ఘటకోపర లింకు రోడ్డు,
అంధేరి (ఈస్ట్), ముంబై – 400 093

టోల్ ఫ్రీ నం.  1800 2093247 ecissupport@equifax.com

**స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్వావలంబన  భవన్ , ప్లాట్ నం. సీ-11, 'జి ' బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్
బాంద్రా (ఈస్ట్)
ముంబై - 400 051 మహారాష్ట్ర

టోల్ ఫ్రీ నం. : 1800 226753 www.sidbi.in/en


Copyright © 2021, Equifax Inc., Atlanta, Georgia. All rights reserved. Equifax is a registered trademarks of Equifax Inc.